ప్రజాశక్తి

శుక్రవారం 29 మార్చి 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





ప్రచారాలకు ఊపు

- అనుమతులకు పెరుగుతున్న దరఖాస్తులు
- వచ్చినవి 300, ఆమోదం పొందినవి 208
- తిరస్కరణకు గురైనవి 23

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రచారం క్రమేణా వేడెక్కుతోంది. ఎన్నికలు నాలుగో విడతలో ఉండటంతో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు ప్రచారంలో వేచిచూసే ధోరణిలో ఉన్నారు. అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థులు మాత్రం అనుమతులు కోరుతూ దరఖాస్తులు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 300 ప్రచార దరఖాస్తులు రాగా, వాటిలో 208 దరఖాస్తులు ఆమోదం పొందాయి. 23 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి.

కృష్ణాజిల్లాలో ప్రధాన పార్టీల ప్రచారం జోరందుకుంటోంది. ప్రధాన ప్రతిపక్ష కూటమిలో జనసేనకు కేటాయించిన సీట్లు మినహా అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్ష టిడిపి అభ్యర్థులు ఖరారయ్యారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పని సరి. అనుమతులకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆఫ్‌లైన్లో పూర్తిచేసి అధికారులకు నేరుగా అందించిన దరఖాస్తులను సైతం ధృవీకరణ పత్రాలను పరిశీలించిన తర్వాతే ఆన్‌లైన్లో నమోదు చేసి అనుమతులు మంజూరు చేస్తారు. ఆన్‌లైన్ నమోదుకు ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా సువిధ యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రచారానికి అవసరమైన లౌడ్ స్పీకర్లు, బ్యానర్లు, సభలు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాల వినియోగం, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ తదితరాలకు సంబంధించి పోలీస్, మున్సిపల్ కమిషనర్, రహదారులు భవనాలు తదితర శాఖల అధికారుల అనుమతులు తీసుకోవాలి. సువిధ యాప్లో పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి సింగిల్ విండో పద్ధతిన నియోజకవర్గ స్థాయిలో రిటర్నింగ్ ఆఫీసర్లు అనుమతులు మంజూరు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో డోర్ క్యాంపెయిన్‌కు సైతం అనుమతి తీసుకోవాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది.



మచిలీపట్నం అసెంబ్లీకి అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు

జిల్లా కేంద్రంలోనే ప్రచారానికి అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. గురువారం ఉదయానికి మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి 121 దరఖాస్తులు చేసుకున్నారు. సాయంత్రానికి వాటి సంఖ్య మరో 39 పెరిగింది. వైసిపి నుండి 80 , జనసేన నుండి 50, టిడిపి నుండి 30 చొప్పున 160 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత గుడివాడ నుంచి 46 దరఖాస్తులు, పామర్రు నుంచి 16, పెడన నుంచి ఎనిమిది, పెనమలూరు నుంచి ఆరు దరఖాస్తులు ప్రచార అనుమతులు కోరుతూ వచ్చాయి. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి అత్యల్పంగా రెండు దరఖాస్తులు మాత్రమే అందాయి. పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఆరు దరఖాస్తులు రాగా రెండు దరఖాస్తులు పరిశీలించి అనుమతులు ఇచ్చారు. మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు అవనిగడ్డ అసెంబ్లీకి ప్రతిపక్ష కూటమి నుంచి పోటీ చేయాల్సిన జనసేన పార్టీ అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో ప్రచారం దరఖాస్తులు తక్కువగా ఉన్నాయి.



నగదు లావాదేవీలపై నిఘా

- ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తున్న యంత్రాంగం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్యాంకు ఖాతాలు, అక్రమ లావాదేవీలపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. వ్యక్తులు, నాయకులు, సంస్థలు...ఇలా పలు ఖాతాల నగదు లావాదేవీలపై అధికారులు నిఘా పెట్టారు. ఎటిఎంల నుంచి నగదు తీయడంతోపాటుగా నేరుగా బ్యాంకుల నుంచి చేసే విత్‌డ్రా, డిజిటల్ లావాదేవీలపై అధికార యంత్రాంగం కన్నేసి ఉంచింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అధిక మొత్తంలో నగదు లావాదేవీలను అనుమానాస్పదమైనవిగా గుర్తించనున్నారు. నగదు లావాదేవీలపై పర్యవేక్షణకు జిల్లాకు ఒక కమిటీ వేశారు. దీనికి ఎన్టీఆర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కమిటీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ప్రతి రోజూ బ్యాంకుల వారీగా నగదు లావాదేవీల వివరాలను సేకరించాలని నిర్ణయించారు. ఈ వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఎప్పటికప్పుడు నివేదించే విధంగా మోనటరింగ్ చేపట్టాలని నిర్ణయించారు. రోజుకు రూ. 1 లక్ష అంత కంటే ఎక్కువ నగదుకు సంబంధించిన లావాదేవీలపై నిఘా పెట్టారు. నెలకు రూ.10 లక్షలు అంత కంటే ఎక్కువ నగదు విత్‌డ్రా చేసే వ్యవహారాలపై దృష్టి సారించారు. ఒక బ్యాంక్ అకౌంట్ నుంచి మరో బ్యాంకు అకౌంట్‌కు చేపట్టే మనీ ట్రాన్స్‌ఫర్లపైనా ప్రత్యేక నిఘా ఉంచారు. అందులో భాగాంగా ప్రత్యేకించి మనీ ట్రాన్స్‌ఫర్ డెయిలీ రూ.5 లక్షలు అంత కంటే ఎక్కువ నగదు బదీలకు సంబంధించిన లావాదేవీలపైన, నెలకు రూ.50 లక్షలు అంత కంటే ఎక్కువ నగదు లావాదేవీలపైన నిఘా పెట్టడంతోపాటు వాటి వివరాలను సేకరించాలని నిర్ణయించారు. డిజిటల్ పద్ధతుల ద్వారా కూడా నగదు ట్రాన్‌శాక్షన్స్ జరుగుతున్న నేపథ్యంలో వాటిపైనా నిఘా ఉంచాలని నిర్ణయించారు. గూగుల్‌పే, ఫోన్‌పేతోపాటు యుపిఎ ట్రాన్‌శాక్షన్స్ వివరాలను డెయిలీ బేసెస్ మీద తీసుకోవాలని నిర్ణయించారు. ఒక ఖాతా నుంచి ఎక్కువ నెంబర్లకు నగదు బదిలీలపైన వివరాలను సేకరించాలని నిర్ణయించారు. ఈపద్ధతిలో రూ.2 వేలు అంతకంటే ఎక్కువ నగదు బదీలపై వివరాలను సేకరించనున్నారు. ఉదాహరణకు ఒక లక్ష రూపాయల నగదును ఒక వ్యక్తి నుంచి ఒక్కో వ్యక్తికి రూ. 2వేల చొప్పున అనేక మంది వ్యక్తులకు నగదు బదిలీ చేస్తే అలాంటి కేసులను అనుమానాస్పద కేసులుగా పరిగణలోకి తీసుకుంటారు. అయితే ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లాలో ఎలాంటి అనుమానాస్పదమైన నగదు బదిలీల కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. ఇలా సేకరించిన వివరాలను జిల్లాస్థాయిలో కలెక్టర్‌కు నివేదిస్తారు. అక్కడ నుంచి రాష్ట్ర స్థాయిలో ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆ వివరాలను చేరవేస్తారు. ఒక వేళ సస్పెక్టెడ్ కేసులేమైనా ఉన్నట్లు తేలితే ఆదాయ పన్ను అధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి గుట్టురట్టు చేస్తారు. 2024 జనవరి నుంచే బ్యాంకు ఖాతాల మోనటరింగ్ చేపట్టారు. ఎన్నికలయ్యేంత వరకు ఇది కొనసాగనుంది. ఎన్టీఆర్ జిల్లాలో అన్ని బ్యాంకులు కలిపి మొత్తం 528 బ్రాంచ్‌లున్నాయి. వీటిలో ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌లు ఉన్నాయి. యాక్సెస్, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రైవేటు బ్యాంకుల బ్రాంచ్‌లు ఎక్కువుగా ఉన్నాయి.





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐఅండ్‌పిఆర్ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి; మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, సిపి కాంతిరాణాటాటా, చిత్రంలో జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, విఎంసి కమిషనర్ స్వప్పిల్ దినకర్ పుండ్కర్, డిఐపిఆర్ఒ యు.సురేంద్రనాథ్, డిపిఆర్ఒ ఎస్.వి.మోహనరావు తదితరులు

తప్పుడు సమాచారంపై అప్రమత్తత అవసరం

- ఐపిఆర్ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి
- మీడియా సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : తప్పుదోవ పట్టించే సమాచార ప్రవాహం పట్ల అప్రమత్తత అవసరమని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో గల జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం మీడియా సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ముందుగా మీడియా సెంటర్‌ను ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రారంభించారు. అనంతరం మీడియా సెంటర్‌ను, ఇసిఐ రూపొందించిన హ్యాండ్ బుక్ స్టాల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఐ అండ్ పిఆర్ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు.. ఇలా వివిధ స్థాయిల్లో అధికారులు అందించిన, ధృవీకరించిన సమాచారాన్ని ఈ మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో విజేతల వివరాలు, మెజారిటీ తదితర వివరాలను డిస్‌ప్లే చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మీడియా పాత్ర కీలకం : కలెక్టర్ డిల్లీరావు

మీడియా సెంటర్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువుపట్టయిన ఎన్నికలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. మీడియా (మిగతా 6లో)

ముగిసిన పెనుగంచిప్రోలు చిన తిరునాళ్ల

వార్త 4లో



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శుక్రవారం సాయంత్రం 6.34

సహర్ : శనివారం ఉదయం 4.50

తాగునీటి సమస్య పరిష్కారానికి రాజకీయ నిర్ణయం తీసుకోలేం

బందరు ఎమ్మెల్యే పేర్ని నాని

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో మచిలీపట్నంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి రాజకీయ నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. మచిలీపట్నంలోని పంచాయతీరాజ్ కాలనీలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీటి సమస్యపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమస్య పరిష్కారానికి అధికారులు మాత్రమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తరకటూరు పంపుల చెరువులో 5.2 మీటర్లుల స్టోరేజీ పెడతారని, ఈ ట్యాంకు పరిధిలో గ్రామాలకు నీరు ఇచ్చిన ప్రతి రోజు ఏడు సెంటీమీటర్లు నీటి సాంద్రత తగ్గిపోతుందని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పేర్ని నాని

తెలిపారు. ఎంతో ముందు చూపుతో నీటి సమస్య లేకుండా మచిలీపట్నం ప్రజలకు ఐదేళ్లుగా తాగునీరు అందించామని తెలిపారు. ఈ ఏడాది కృష్ణా నదికి వరద రాకపోవడం శ్రీశైలం ప్రాజెక్టులో నీరు లేకపోవడం సమస్యగా మారిందన్నారు. పులించింతలలో ఉన్న 4.50 టిఎంసిల నీటినే పరివాహక ప్రాంతంలో తాగునీటి చెరువులు నింపడానికి వర్షాలు కురిసే వరకు పొదుపుగా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. టిడిపి పాలనలో 2017 వేసవిలోనూ, 2018 సెప్టెంబర్‌లో ప్రజలు నీటికి తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. రోజు 50 వేల లీటర్లు శుద్ధి చేయని నీరు మెడికల్ కాలేజీకి ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందన్నారు. 2016 కొల్లు రవీంద్ర హయాంలో తరకటూరు చెరువు నింపడానికి రూ.50 లక్షలు అడ్వాన్స్‌లు ఇచ్చారని, దీనిలో భోజనాలకు ఆటో ఛార్జీలకు రూ. 4.99లక్షలు ఖర్చు చేశారన్నారు. ఈ సమావేశంలో మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం డాక్టర్ లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో



గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 58 మంది విద్యార్థులు, అధ్యాపకులు స్పెషల్ పోలీస్ ఫోర్స్ కానిస్టేబుళ్లు ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇల్లా రవి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రమణారావు, కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్నే స్వామి, మైలవరం రెడ్ క్రాస్ బ్రాంచ్ సెక్రటరీ జి నాగిరెడ్డి పాల్గొన్నారు.

రామాలయం ప్రతిష్ట

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల పెద్ద బజారులో రాతితో పునర్నిర్మాణం చేసిన రామాలయం ప్రతిష్టా కార్యక్రమం గురువారం అంగరంగవైభవంగా జరిగింది. దేవాదాయ శాఖ, టిటిడి నిధులతో



పాటు దాతల సహాయంతో సమారు 5 కోట్ల రూపాయల భారీ వ్యయంతో పూర్తిగా రాతితో దేవాలయ నిర్మాణం జరిగింది. గురువారం ఉదయం 9.41 నిమిషాలకు విగ్రహాల ప్రతిష్ట జరిగింది. ఎన్టీఆర్ జిల్లాతో పాటు తెలంగాణా ప్రాంతం నుండి 50 వేల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దేవాలయం వెనుక ప్రత్యేకంగా ఏర్పాటు చేసన ఖాళీ స్థలంలో 40 వేల మందికి అన్నదానం చేశారు. నందిగామ ఎమ్మెల్యే డాకర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆటో బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన కె.అగ్రహారం గ్రామంలో గురువారం జరిగింది. జగ్గయ్యపేట నుండి ముత్యాల వైపు వెళుతున్న ఆటోను బైక్ ఓవర్ టేక్ చేస్తుండగా బైకు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పొలాల్లో దూసుకు వెళ్లింది. బైక్‌పై గల ఇరువురు యువకులు గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: ప్రజలు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని పమిడిముక్కల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వేల్పూరు, ముళ్లపూడి, హనుమంతపురం గ్రామాలలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ ఫోర్స్ ప్రసాద్ పాల్గొన్నారు ఓటు హక్కును వినియోగించుకుని మంచి వ్యక్తులు ఎన్నుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పౌలుముక్కల మండలంలో పేకాట యోదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని నాయన 2024 లో జరిగే ఎన్నికల్లో పరిరక్షణకు గ్రామాల్లో పర్యటించి ధైర్యం కల్పిస్తున్నామని తెలిపారు.



మాట్లాడుతున్న నాగరాజు

రసాయన సంబంధిత ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రము ఆధ్వర్యములో హైడ్రోజన్ జనరేషన్ ప్లాంట్ చతుర్ధ దశ లో రసాయనిక సంబంధిత ప్రమాదాలు వాటి నివారణోపాయాముల పై ఆన్ సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్, అవగాహనను చీఫ్ ఇంజినీర్ టి. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ క్లోరిన్, హైడ్రోజన్, అమోనియా డోజింగ్ చేసేటపుడు చాలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఏమాత్రం ఏమరుపాటు వహించినా పెద్ద ప్రమాదము సంభవించడమే గాకుండ ప్రాణహాని జరుగుతుందని తెలియజేశారు. విపత్తు స్పందనా దళం ఆమోనియాను లీక్ చేశారు. దానిని ఏ విధంగా అరికట్టవచ్చో ప్రదర్శనా పద్ధతి ద్వారా మాక్‌డ్రిల్ నిర్వహించారు. భద్రతా అధికారి యమ్. నాగబాబు విపత్తులను ఎదుర్కొనే మార్గాల గురించి, వ్యూహాలు ప్రతివ్యూహాలు గురించి తెలియజేసినారు. వివిధ కమిటీలు ఎలా సమన్వయం చేయాలో సలహాలు, సూచనలు అందించారు. ధర్మల్ విద్యుత్ కేంద్రాలలో సంభవించే ఎలక్ట్రికల్ ప్రమాదాలు, అమోనియా ప్రమాదాలు, హైడ్రొజన్ ప్రమాదాలు, గ్యాస్ ప్రమాదాలు ఎదురైతే సమర్ధవంతముగా ఎలా ఎదుర్కొనవచ్చో, ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని ఎలా తగ్గించుకోవచ్చో తెలియజేశారు. ఫ్యాక్టరీ మేనేజర్ సుబ్రహ్మణ్యం వత్తి జనిత వ్యాధులు నివారణోపాయములు గురించి, రసాయనాలు వాడేటపుడు తీసుకొవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. హైడ్రోజన్ గాలితో, ఆక్సిజన్‌తో కలిసినప్పుడు ప్రేలుడు సంభవిస్తుందన్నారు. . రసాయనాలు వాడటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు గురించి, జబ్బులు గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్లు అనురాధ, లక్ష్మీ ప్రభాకరశాస్త్రి, ఎమ్. నాగబాబు, స్టాండ్ బై కంబాటింగ్ టీమ్, సేఫ్టీ టీమ్, ఫైర్ అండ్ రెస్క్యూ టీమ్, మెడికల్ టీమ్, సెక్యూరిటీ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి-విజయవాడ: పశ్చిమ డివిజన్ ఎసిపి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలోని కోటికలపూడి గ్రామంలో, నార్త్ డివిజన్ ఎసిపి డి.ఎన్.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో సత్యనరాయణ పురం పోలీస్ స్టేషన్ పరిదిలో శారదా కళాశాల, బి.ఆర్.టి.ఎస్.రోడ్, శ్రీనగర్ కాలనీ, మధురానగర్ ఏరియాలో ఆయా డివిజన్ల ఇన్స్పెక్టర్లు, సుమారు 200 మంది సివిల్,ఏ.ఆర్. పారామిలటరీ బలగాలు, ఏ.పి.ఎస్.పి. పోలీస్ వారితో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయంగా పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలిపారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

ఇబ్రహీంపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో డి.సి.పి.లు



అదిరాజ్ సింగ్ రానా, కె.శ్రీనివాస రావు, హరికష్ణ పర్యవేక్షణలో విజయవాడ పశ్చిమ డివిజన్ ఏ.సి.పి. పి. మురళీకష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలో కోటికలపూడి గ్రామంలో కోటికలపూడి రామాలయం వద్ద నుండి కోటికలపూడి ఎంపీపీ స్కూల్ వరకు సుమారు వంద మంది సివిల్, ఏ.ఆర్. మరియు పారామిలటరీ బలగాలు వారితో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం.సత్యనారాయణ, ఎస్ఐ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

37 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అంతర్ జిల్లాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ వాటిని విక్రయిస్తున్న బైక్ దొంగను గురువారం తోట్ల వల్లూరు పోలీసులు చాకచక్యంగా అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి సుమారు రూ.20 లక్షల విలువ చేసే 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాలను గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్‌తో కలిసి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఉయ్యూరు సీఐ కిషోర్ బాబు, తోట్లవల్లూరు ఎస్సై విశ్వనాథ్, సిబ్బందిని అభినందించి వారికి నగదు రివార్డును అందించారు. గుంటూరు జిల్లా వల్లభాపురం గ్రామ రాంనగర్కు చెందిన ఒడుగు సుబ్బారావును తోట్లవల్లూరు కరకట్టపై వాహనాలు తనిఖీల్లో భాగంగా అదుపులోకి తీసుకొని విచారించారు. అతడు అంతర్ జిల్లా బైకుల దొంగగా గుర్తించారు. స్వాధీనం చేసుకున్న 37 ద్విచక్ర వాహనాలకు సంబంధించి 31 కేసులు నమోదు కాగా, మిగిలిన మోటార్ సైకిల్ లకు సంబంధించి పూర్తి విచారణ కొనసాగుతుందని ఎస్‌పి తెలిపారు. అరెస్టు చేసిన ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఉయ్యూరు లోని 10 వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ పూర్తిపారదర్శకంగా జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సుమారు 31 కేసులలో 37 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ఈ కేసు ఛేదించడానికి కృషి చేసిన ప్రతి ఒక్క సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరస్థుడు ఎంత తెలివిగా నేరం చేసినప్పటికీ పోలీసుల నుంచి తప్పించుకోవడం అసాధ్యమని ఎస్పీ అన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అద్నాన్ నయీం



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

రేపు 'రన్ ఫర్ జీసెస్'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణ దైవ సేవకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే రన్‌ఫర్ జీసెస్‌ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక లింగవరంరోడ్‌లోని రివైవల్ పెంతెకొస్తు ప్రార్ధన మందిరం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జి.శ్యాంబాబు మాట్లాడుతూ ఈ నెల 30వ తేది శనివారం నిర్వహించే రన్‌ఫర్ జీసెస్ శనివారం ఉదయం 5.30 నిముషాలకు లింగవరం రోడ్డులోని జి.ఏ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించే రివైల్‌పెంతెకొస్తు చర్చి నుండి పామర్రురోడ్డులోని ఆర్‌సియం చర్చి-2 వరకు జరుగుతుందన్నారు. పాస్టర్లు బిషప్ అప్పికట్ల జాషువా, డా॥ జి.ఏ శేఖర్, ఫాదర్ గుజ్జుల మైఖేల్, ఎలైజా, ఎలీషా పాల్గొన్నారు.

పెదకల్లేపల్లిలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి గ్రామపంచాయతీలో వీధి దీపాల సరఫరా నిలిపి వేయటంతో అంధకారం అలుముకుంది. మండలంలో అతిపెద్దదైన పెదకళ్లేపల్లి గ్రామపంచాయతీలో వీధి దీపాలకు సంబంధించి విద్యుత్ బిల్లులు చెల్లించని కారణంగా విద్యుత్ శాఖాధి కారులు రెండు రోజుల క్రితం సరఫరా నిలిపివేశారు. పంచాయతీ పరిధిలోని వీది దీపాలు, మంచినీటి సరఫరా వంటి ఇతరత్రా అవసరాల కుగానూ రూ.14 లక్షలు బకాయి ఉన్నట్టు సంబంధిత శాఖాధికారులు తెలియజేశారు. 2021 ఏప్రిల్ నుంచి గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన రూ.56 లక్షల నిధులు కనీస సమా చారం లేకుండా ప్రభుత్వం మినహాయిం చుకున్నట్టు సర్పంచ్ అరజా సంధ్యారాణి తెలిపారు. ఎప్పటివరకు బకాయిలు చెల్లించారో తెలియజేయకుండా ప్రస్తుతం 14 లక్షల బకాయి ఉందని సరఫరా నిలివి వేయటంపై తీవ్ర స్థాయిలో సర్పంచ్ మండిపడ్డారు. రాత్రి సమయంలో ఏమైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ బాధ్యత వహిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 14 లక్షల బకాయిలు దఫా లు వారీగా చెల్లిస్తామని, ప్రస్తుతం ఒక లక్ష చెల్లిస్తామని చెప్పినా సరఫరా నిలిపివేశామని ఆరోపించారు.

బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ సీటివ్వాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కి టాయించాలని కోరుతూ నియోజక వర్గంలోని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం అవనిగడ్డ టిడిపి పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ నేతలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యలపై అధికార పార్టీపై పోరాడిన వ్యక్తి బుద్ధ ప్రసాద్ అన్నారు. కాసానగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయి 18 మందికి తీవ్ర గాయాలైన దుర్ఘటనలో ప్రభుత్వం వారికి న్యాయం చేయకపోవడంతో బాధితుల తరపున న్యాయం కోసం దళిత సంఘాలతో కలిపి పోరాడి న్యాయం జరిగేలా చేసిన ఘనత బుద్ధ ప్రసాద్ కి దక్కుతుం దన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మద్దూరి కాంతారావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మంచాల మహేంద్ర కుమార్ రాజా, అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, పెదప్రోలు సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు

30 నుండి ఎన్నికల ప్రచారం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం: నియోజకవర్గంలో ఈ నెల 30వ తేది నుండి ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రకటించారు. గురువారం తన కార్యాలయంలో విజయవాడ రూరల్, బాపుల పాడు, గన్నవరం, మండల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. వంశీ మాట్లాడుతూ.. ఎనికేపాడులో బందరు కాలువ కట్టపై నివాసితుల వద్ద నుండి శనివారం ఉదయం 7 గంటలకు ఎన్నికల ప్రచా రాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం ప్రసాదంపాడు, రామవరప్పాడులో ఎన్నికల ప్రచారం కొనసాగ నుందన్నారు. ఈ సమావేశంలో గన్నవరం ఎంపీపీ అనగాని రవి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పార్టీ మండల కన్వీనర్ నీలం బాలు, కార్యాలయ ఇన్చార్జ్ మేచినేనిబాబు పాల్గొన్నారు.

ఉప్పాల రాము ప్రచారం

ప్రజాశక్తి బంటుమిల్లి : పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను చూసి మరొకసారి ఆదరించాలని జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక, పెడన వైఎస్ఆర్సిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. గురువారం బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లోని పల్లిపాలెం, పోడు, చిన్న గొల్లపాలెం, పెద తుమ్మిడి, లక్ష్మీపురం గ్రామాల్లో హారిక, రాములు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు ఒక్కొక్కటి ఆయా గ్రామాల్లోని ప్రజలకు వివరించారు.

అమెరికాకు కెయు విద్యార్థులు

- ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కష్ణా విశ్వవిద్యాలయం నుండి ఎంపిక చేసిన ఐదుగురు విద్యార్థులు ఉన్నత చదువులు నిమిత్తం అమెరికాకు వెళ్లనున్నట్లు ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రకటించారు. గురువారం కెయూ ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. గత నెలలో అమెరికాకు చెందిన సిలికానాంధ్ర విశ్వ విద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందనీ గుర్తు చేశారు. దానిలో భాగంగా ఆసక్తి కలిగిన ఐదుగురు విద్యార్థులు కు అమెరికాలో ఎంఎస్ చదవడానికి అవసరమైన ట్యూషన్ ఫీజు లేకుండా అడ్మిషన్ ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం 39వ డివిజన్ గొడుగుపేటలో టీడీపీ నుండి 50 కుటుంబాలు గురువారం వైసీపీలో చేరాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన మరియు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి తమ సమస్యలను తీర్చే పేర్ని కష్ణమూర్తి పై నమ్మకం కలగడంతో వైసీపీలో చేరామని పలువురు తెలిపారు. మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్లు, పట్టణ అధ్యక్షులు సలార్ దాదా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అచ్చేబా, రూరల్ కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్ , చిటికిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్థితిలో రైతులు

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడుతున్న రైతన్నకు పంటలకు గిట్టుబాటు ధరలు లేని పరిస్థితి ఏర్పడుతోందని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని కృష్ణామిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ఆవరణలో 32వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జస్టిస్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ దక్షణ భారత దేశంలో రైతుల్లో ఐక్యత లేని పరిస్థితి ఉందని, రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలోపు ప్రకృతి వైపరీత్యాలు రావటంతో రైతు కుదేలై పోతున్నాడన్నారు. ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. సహకార రంగంలో కృష్ణామిల్క్ యూనియన్ దినదినాభివద్ధి చెందుతూ అత్యధిక పాలసేకరణ ధర చెల్లిస్తూ పాడిరైతు కుటుంబాలకు ఆర్థికభరోసా కల్పిస్తోందని ఆయన అభినందించారు. చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ రైతు కుటుంబం నుండి కష్టపడి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి చేపట్టారని కొనియాడారు. అత్యున్నత పదవిలో ఉన్నా కష్ణామిల్క్ యూనియన్



ఎన్‌వి రమణను సత్కరిస్తున్న చలసాని ఆంజనేయులు

గురించి పాడిరైతుల గురించి ఆరాతీసిన వ్యక్తి జస్టిస్ ఎన్.వి.రమణ అని కొనియాడారు. అనంతరం జస్టిస్ ఎన్.వి.రమణ చేతులమీదుగా పాడిరైతులకు 3వ విడతగా 12 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. అంతకుముందు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎన్‌వి రమణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఈశ్వరబాబు, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి, కేతినీడి తేజోమూర్తి, మూల్పూరి సాయిశోభనౌచౌదరి పాల్గొన్నారు.

ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ మండల పరిధిలోని చినముత్తేవికి చెందిన చీలి వీరాస్వామి నిడుమోలు(70) గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం నిమిత్తం వెళుతూ ఉండగా నిడుమోలులో రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి మచిలీపట్నం వైపు వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు. భార్య గతంలో మరణించారు. కూచిపూడి పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వద్ద మంగళవారం రాత్రి 216 జాతీయ రహదారిపై బొలెరో-ఆక్వా కంటైనర్ ఢీ కొన్న ప్రమాదంలో దంపతులు గాయాలయ్యాయి. మోపిదేవి మండలం అయోధ్య గ్రామానికి చెందిన వేములపల్లి శ్రీహరి (చిట్టి) దంపతులు కస్తానుపాలెం నుంచి బొలెరో వాహనంలో చల్లపల్లి మీదుగా రామానగరం వెళుతుండగా ఎదురుగా వస్తున్న బొలెరో ఆక్వా కంటైనర్ను ఢీకొట్టడంతో బొలెరో వాహనం నుజ్జునుజ్జవగా కంటైనర్ పల్టీలు కొట్టి పొలాల్లోకి దూసుకువెళ్ళింది. ప్రమాదంలో గాయపడిన చిట్టి దంపతులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకుని పరిశీలించారు

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం


ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం వేములపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో ఒంటి నిట్టాడి ఇల్లు దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు మేరకు వేములపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మునిపల్లి ఏడుకొండలుకు చెందిన ఇంటిలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించడంతో పాటు మొవ్వ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా వారు వచ్చి మంట లను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇల్లు మొత్తం కలిపోవడంతో బాధితులు కట్టుబట్ట లతో మిగిలారు. సుమారు రూ.2.50 లక్షలు ఆస్తినష్టం జరిగింది.

నాగేశ్వరరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడుకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు నేత, సిపిఎంల్ నేత దాకారపు నాగేశ్వరరావు (92) మృతిచెందాడు. దిగ్గజ నేత పుచ్చలపల్లి సుందరయ్య సహచరుడుగా నాగేశ్వరరావు పనిచేశారు. రైతు సమస్యలపై పలు ఉద్యమాల్లో కీలకంగా పనిచేశా రు. భౌతికకాయాన్ని కంకిపాడు మండలం సిపిఎం సీనియర్ నాయకులు వేమూరు నాగేశ్వరావు, సిపిఎం మండల కార్య దర్శి తా డంకి నరేష్, దాకారపు నాగేశ్వరావు సందర్శించి నివాళులర్పించారు

బందరు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బూరగడ్డ అశోక్ ఎస్,ఎస్,ఎస్ సాయిబాబులు ఎన్నికయ్యారు. గురువారం మచిలీపట్నం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతన కమిటీ ఎన్నికయ్యారు. కోశాధికారిగా అద్దేపల్లి నిరంజన్‌రావు, సహాయ కార్యదర్శిగా పి రూపా రాణి, లైబ్రరీ సెక్రటరీగా ఎస్ లలిత కుమారి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా పి సూర్య ప్రకాష్,కార్యవర్గ సభ్యులుగా బి వెంకటేశ్వరరావు ఆర్జా శ్యామ్ ప్రసాద్, పడమట ప్రవీణ్ కుమార్ ,గండేపల్లి శ్రీనివాస్ ,జి వెంకటరమణమ్మ, బి కిరణ్ కుమార్ , జి.విజయ బాబు,వి రాధాకష్ణమూర్తి ఎన్నికయ్యారు. అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలో బూరగడ్డ అశోక్ కుమార్ ప్రత్యర్థి మాది వాడ వెంకట నరసిం హారావు పై 82 ఓట్ల ఆదిక్యంతో గెలు పొందారు. ఈ ఎన్నికలలో మొత్తం పోలైన ఓట్లు 256. బూరగడ్డ అశోక్ కుమార్ 163 పోలవగ , మాదివాడ వెంకట నరసింహారావు 81, పొలయ్యాయి . నోటకు 10, చెల్లనివి 2 ఓట్లు పొలయ్యాయి. ఎలక్షన్ కమిషనర్ గావింజమూరు శివరాం ఎన్నికలను పర్య వేక్షించారు. గెలుపొందిన బూరగడ్డ అశోక్ కుమార్ పలువురు సీని యర్ జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది అభినందించారు.



అర్జునరావుకు నివాళి

ప్రజాశక్తి-అజిత్ సింగ్‌నగర్: పది రోజుల క్రితం విద్యుద్ఘాతంతో మృతిచెందిన భవన నిర్మాణ కార్మికుడు వి.అర్జునరావు సంస్మరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ అర్జునరావు పైపుల రోడ్డులో ఒక బిల్డింగ్ నిర్మాణ పనులలో భాగంగా ఇసుక మోస్తున్న సందర్భంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడని అన్నారు. భవన యజమానితో మాట్లాడి ఆ కుటుంబానికి సుమారు రూ.5.25 లక్షలు పరిహారం ఇప్పించినట్లు చెప్పారు. ప్రమాద బీమా రిజిస్ట్రేషన్ చేయకుండా ఎన్నికల కోడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. 1500 కోట్ల రూపాయలకు పైగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కర్రోతి దుర్గారావు, డివిజన్ ఇంచార్జ్ ఎన్.నాగేశ్వరరావు, పి.సాంబిరెడ్డి, పున్నయ్య, జె.నాగరాజు, టి.నాగరాజు, డి.రాజారత్నం పాల్గొన్నారు.



వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-నందిగామ: జగన్ పాలనలోనే నందిగామ అభివృద్ధి చెందిందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ మెయిన్ బజార్ ఐదో వార్డులో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ఐదేళ్ల కాలంలో నందిగామను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు.

సమ్మర్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ: రోడ్డుపై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేసవి కాలంలో వడగాలులు తగిలి అనారోగ్యంపాలవ్వకుండా ఉండటానికి వీలుగా నగర పోలీసు కమీషనర్ కాంతి రాణా టాటా ట్రాఫిక్ విధులు నిర్వహించు సిబ్బందికి సమ్మర్ కిట్ వస్తువులను గురువారం పంపిణీ చేశారు. కిట్ బ్యాగ్, మిల్టన్ 1లీటర్ వాటర్ బాటిల్, చలువ కళ్ల అద్దాలు, గ్లూకోన్ పాకెట్స్, నాప్కిన్స్ -2 అందజేశారు. ట్రాఫిక్ రెగ్యులేట్ చేసే 358 మంది ట్రాఫిక్ సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా చేతులమీదుగా సమ్మర్ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కె.చక్రవర్తి పాల్గొన్నారు.



గుంటుపల్లి చెక్‌పోస్ట్ పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ డిసిపి హరికృష్ణ గుంటుపల్లి రమేష్ నగర్ చెక్ పోస్ట్ ను సందర్శించి స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అనంతరం చెక్‌పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిపితో పాటు సిఐ ఎం సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.



సెయింట్ థామస్‌లో చిత్రలేఖనం పోటీలు


ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురువారం చిత్ర లేఖనం పోటీలు జరిగాయి. సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ పోటీల్లో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ చిత్రకారులు, లయన్ పి.రమేష్ చిత్ర లేఖనం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి లయన్ పిజె సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లయన్ డాక్టర్ రాజు డేవిడ్ దొంతులూరి తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన తిరుపతమ్మ చిన తిరునాళ్ల



ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజు అయిన గురువారం రాత్రి ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ మహోత్సవం సమర్పణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది. ముందుగా అనిగండలపాడు గ్రామంలోని అమ్మవారి వంశీకులు కొల్లా. శ్రీనివాసరావు నివాసం వద్ద ఆలయ వేద పండితులు, అర్చకులు పురోహితులు లో ఆధ్వర్యంలో వేదమంత్రోచరణ లతో డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు నుండి వచ్చిన యాత్రికులు ఉదయం నుంచే అనిగండలపాడు గ్రామానికి చేరుకున్నారు. డీసీపీ కె శ్రీనివాసరావు, ఎసిపి రవికిరణ్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ పసుపు కుంకుమ బండ్లుకు ఆలయం వద్ద కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు ధర్మకర్తలు లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో పుట్టింటి వారికి ఆలయ అధికారులు పానకం ఇచ్చి సన్మానించారు. పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ చంద్రమ్మ అమ్మవారు వంశీయులు కన్నెటి వెంకట రమణ నివాసం నుంచి కూడా భారీ ఊరేగింపుగా వచ్చి చంద్రమ్మ అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు.



ఎన్నికల నిబంధనలు పాటించాలి : కమిషనర్



మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్నికల నియమావళిని అనుసరించి విజయవాడ మధ్య నియోజక వర్గములోని ప్రింటర్స్, పబ్లిషర్స్ యజమనుల సమావేశము నగరపాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్యాలయములో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కమిషనర్ మాట్లాడుతూ... ఈ సమావేశములో నగర పాలక సంస్థ కమీషనర్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రింటర్స్/పబ్లిషర్స్, పాంప్లెట్స్, పోస్టర్స్ ముద్రించు విషయములో ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఎపి డిస్ ఫిగర్ మెంట్ ఆఫ్ ఓపెన్ ప్లేసెస్, ప్రొహిబిషన్ ఆఫ్ అబ్జెక్షనబుల్ పోస్టర్స్ ఆక్ట్ 1997 ప్రకటనలు ముద్రించుకొను యజమానుల నుండి తీసుకొనవలసిన అండర్ టేకింగ్‌లను, నిబంధనలు ఉల్లఘించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరపాడు తండా గ్రామానికి చెందిన పది కుటుంబాలు గురువారం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైసిపిలో చేరాయి.. వారికి ఉదయభాను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. మార్టూరులోని శ్రీ మహాలక్ష్మి సాయి గ్రానైట్స్‌కు చెందిన టి.మల్లిఖార్జునరావు అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుక 124 గ్రాములు బరువు గల బంగారు చైన్, సూత్రాలను ఆలయ అధికారులను కలిసి గురువారం అందజేశారు. దుర్గగుడిలో ఇటీవల ప్రారంభించిన సౌభాగ్యమస్తు కార్యక్రమంలో భాగంగా 200 మంది నూతన వధూవరులు అమ్మవారిని దర్శించుకున్నారు.





మాట్లాడుతున్న రామకృష్ణ

తాతయ్య మాటలు ఆక్షేపణీయం : రామకృష్ణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక మునేటి అవతల గల నూతలపాటి కన్వెక్షన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, బీఆర్కే ఛానల్ ఎండి బొల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, తెలుగు యువత, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఒక మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాతయ్య మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. తాను వైసిపి నుంచి వచ్చానని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, పార్టీలో ఉన్నా లేకపోయినా ఒక్కటే అంటూ తన గురించి మాట్లాడిన తీరు ఆక్షేపణీయమన్నారు. శ్రీరాం తాతయ్య వెంటనే తన మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మల్లెల గాంధీ, శివ ప్రసాద్, నూతలపాటి చెన్న కేశవ రావు, పొన్నం రంగారావు, వైవిఎస్ రెడ్డి, రావూరి విశ్వనాథం, తుళ్ళూరి శ్రీనివాసరావు, లగడపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు అన్నారు. పట్టణంలోని 8వ వార్డు తొరగుంటపాలెంలో పెద్ద బాజీ ఇంటి వద్ద బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పాల్గొని ముస్లింలకు భోజనం వడ్డించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన యాదవ నాయకులు, కార్యకర్తలు ఆరుద్ర కాటంరాజు(పాండు), ఆరుద్ర పెద్ద సైదులు తదితరులు గురువారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి జాతీయ కోశాధికారి తాతయ్య, నూకల కుమార్‌రాజా, చిన్నబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి రవికుమార్, కూచిపూడి మేరీ తదితరులు శ్రీరాం చిన్నబాబు సమక్షంలో టిడిపిలో చేరారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా , డిసిపి అధిరాజ్ సింగ్ రాణా, కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇతర అధికారులతో కలిసి గన్నవరం అసెంబ్లీ నియోజిక వర్గ పరిధిలోని గూడవల్లి, గుణదల ఇన్నర్ రింగ్ రోడ్, రామచంద్రపాలెం చెక్ పోస్ట్ లను , పటమట నున్న పోలీస్ స్టేషన్ పరిదిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు , సలహాలను అందించారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా మాట్లాడుతూ... చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల రాకపోకలు, తనిఖీలను పరిశీలించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టు సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. సిబ్బంది నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం పట్టుబడితే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. చెక్ పోస్టు సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా పలు సూచనలు చేశారు. పటమట పోలీస్ స్టేషన్ పరిదిలోని ఎనికెపాడు, నిడమానూరు, ప్రసాదంపాడు, రామవరప్పాడు ఏరియాలోని , నున్న పోలీస్ స్టేషన్ పరిదిలోని నున్న, పాతపాడు ఏరియాలలోని పోలింగ్ కేంద్రాలను పోలీసు కమిషనర్ పరిశీలించి, కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు , మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఎ.డి.సి.పి టి.కనకరాజు, ఎసిపి బి.పార్థసారథి పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సిపి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి ఉన్నత లక్ష్యసాధనకు పాటుపడాలని ఆర్‌జివికెటి నూజివీడు డైరెక్టర్ డాక్టర్ ఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల 16 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా అధునాతన పద్ధతులను అవలంబించి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ పూర్తి అయ్యేసరికి ఉద్యోగాలకు అర్హులుగా తీర్చిదిద్దేందుకు ఉషారామ కళాశాల కషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు తెలుసుకోవాలని తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ వీ కే ఎస్ వి ప్రసాద్ కళాశాల వార్షికోత్సవ నివేదికను చదివి వినిపించారు. కళాశాల అకాడమిక్ లో టాఫర్స్ గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ తో కళాశాల చైర్మన్ సత్కరించారు .తొలుత విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కొడాలి నాని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యుడిగా మరోసారి గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం స్థానిక 4,5వ వార్డులోని పాత కరెంటు ఆఫీస్‌రోడ్డు, మార్కెట్ సెంటర్‌లలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మళ్ళి జగన్‌మోహ నరెడ్డిని ముఖ్యమంత్రి చేసి సంక్షేమ పథకాలు ఎటువంటు ఆటంకాలు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి కుటుంబంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు ఎంవి నారాయణరెడ్డి, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన శేషుబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదల నాగబాబును అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నాగబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం నియోజకవర్గ ప్రస్తుత పరిస్థితి రాజకీయాల గురించి చర్చించినట్లు శేషుబాబు తెలిపారు.

అనుమోలుపై అట్రాసిటీ కేసు సరికాదు : సిపిఎం



ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం గన్నవరం మండల నాయకులు, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావుపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడాన్ని పార్టీ గన్నవరం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ నాయకులు బడుగు మరియ దాసు, గన్నవరం పట్టణ నాయకులు గుండిమెడ ఉదయ భాస్కరరావు విలేకరులతో మాట్లాడారు. బాపులపాడు మండలానికి చెందిన సోనీ ప్రశాంతి అనే మహిళ అక్రమంగా వెంకటేశ్వరరావును అట్రాసిటీ కేసులో ఇరికించడాన్ని తప్పుపట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా గన్నవరం నియోజకవర్గంలో పేదలు, దళితుల సమస్యలపై ఆయన పనిచేస్తున్నారని, న్యాయపరమైన విషయంలో దళితులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. అటువంటి వ్యక్తి సోనీ ప్రశాంతిని కులం పేరుతో దూషించినట్లుగా చెప్పడం అత్యంత దుర్మార్గం అని, అంజయ్య అనే న్యాయవాది తరుపున మాట్లాడినందుకు కావాలని ఒక పథకం ప్రకారం అట్రాసిటీ కేసులో పెట్టారన్నారు. గన్నవరం పోలీసులు వాస్తవాలను విచారించి కేసు నమోదు చేయాల్సి ఉందన్నారు. అయితే ప్రశాంతి ఇచ్చిన రిపోర్టులో వాస్తవాలు పరిశీలించకుండా ఏకపక్షంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సబబు కాదన్నారు. ప్రశాంతి వెనుక ఉండి నడిపిస్తున్న దళిత సంఘానికి చెందిన మహిళలు, బిజెపి వ్యక్తులు తప్పుడు కేసులను ప్రోత్సహించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కేసు వ్యవహారంలో డిఎస్‌పి జయసూర్య పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయబద్ధంగా వ్యవహరించాలని, అనుమోలు వెంకటేశ్వరరావు పై పెట్టిన అక్రమ కేసును తొలగించాలని విన్నవించారు. దళితులకు సిపిఎం ఎప్పుడు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ : బుద్ధప్రసాద్



ప్రాచీన పోతురాజు శిలను పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్


ప్రజాశక్తి-చల్లపల్లి : వేల ఏళ్ళ చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ అని పురిటిగడ్డలో లభించిన ఇక్ష్వాకుల కాలం నాటి బ్రాహ్మీశాసనం నిరూపితం చేసిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పురిటిగడ్డ గ్రామంలోని పోతురాజు దేవాలయం పునర్నిర్మాణ క్రమంలో పోతురాజు శిల పురాతన చరిత్ర వెలుగులోకి రాగా బుద్ధప్రసాద్ గురువారం పురిటిగడ్డ వచ్చి శిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాచీన శిల మూడవ శతాబ్దం నాటిది అని తెలిపారు. ఇక్ష్వాకుల కాలం నాటి ఈ శిలపై ప్రాకత భాషలో ఆనందా అనే బౌద్ధ గురువు స్లాబు వేయించాడని వాసి ఉందని ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాసన విభాగం సంచాలకులు తెలియజేశారని బుద్ధ ప్రసాద్ చెప్పారు. శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు క్రీస్తు శకం 200-218 మధ్య దాదాపు వందేళ్లపాటు నాగార్జునకొండ సమీపంలోని విజయపురిని రాజధానిగా చేసుకొని పరిపాలించారని, ఆ సమయంలో దివి ప్రాంతం వారి పాలనలో ఉండేదని బుద్ధప్రసాద్ చెప్పారు. కష్ణానది లోయలో బౌద్ధ మతాన్ని వ్యాపింపచేయడమే కాకుండా బౌద్ధ శిల్ప కళలను ప్రోత్సహించారని చెప్పారు. నాగార్జున కొండను గొప్ప బౌద్ధ విద్యా కేంద్రంగా రూపొందించారని బుద్ధ ప్రసాద్ చరిత్రను వివరించారు. దేశ విదేశాల నుంచి విద్యను అభ్యసించడానికి ఇక్కడకు వచ్చేవారని అప్పటికే ఘంటసాల గొప్ప బౌద్ధ క్షేత్రంగా వర్ధిల్లుతోందని బుద్ధ ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో పురిటిగడ్డ ఖాది ఉత్పత్తిగా కేంద్రంగా వర్ధిల్లిందని తెలిపారు. ఈ పర్యటనలో ఆలయ నిర్మాణ కమిటీ పెద్దలు నాదెండ్ల శివరామకష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు జంపాల అంకమ్మ, టిడిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నాదెండ్ల సురేష్ గ్రామ ప్రముఖులు ఉన్నారు.

గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరినాథ్ ఎన్నిక

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా కొడాలి హరినాథ్ సమీప అభ్యర్థి శ్రీనివాసరావుపై 79 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. గురువారం స్థానిక పాత కోర్టు భవన సముదాయంలో జరిగిన బార్ అసోసియేసన్ ఎన్నికలను ఎలక్షన్ అధికారిగా పి.బాజీషరీఫ్‌ఖాన్ వ్యహరించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా బొల్లవరపు అజయ్‌బాబు ఎండి రఫీపై 23ఓట్లతో, జనరల్ సెక్రటరీగా ఎం. నటరాజు 5 ఓట్ల మేజర్టీతో మండవ రాజేష్‌పై గెలుపొందినట్లు ఎన్నికల అధికారి పి.బాజీషరీఫ్‌ఖాన్ తెలిపారు. ట్రెజరరీగా కె.విప్రకాష్ వివిధ సెక్రటరీలుగా సిహెచ్ కుటుంబరావు, ఎన్.సాంబశివరావు, ఎం.రాజేష్‌లు సభ్యులుగా పలువురు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు.

మృతుల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ


గుడ్లవల్లేరు మండలంలో...


భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మండలంలో పర్యటించారు. చంద్రబాబు నాయుడు గతంలో అరెస్ట్ అయిన కారణంగా మనస్థాపంతో మరణించిన కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అంగలూరు గ్రామానికి చెందిన చేబ్రోలు కోటేశ్వరరావు, పోలిమెట్ల గ్రామానికి చెందిన అట్లూరి వీర వెంకట సంజీవరావుల కుటుంబీకులను పరామర్శించి చంద్రబాబు నాయుడు పంపించిన భరోసా హామీ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మండల అధ్యక్షుడు కె బాపయ్య చౌదరి, సాయయన పుష్పావతి, కొడాలి రామరాజు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడరూరల్: ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చెందాలన్నా, నిజం గెలవాలన్న మళ్ళీ చంద్రబాబును గెలిపించుకోవాలని నారా భువనేశ్వరి పిలుపు నిచ్చారు. గుడివాడ మండలం మోటూరులో నిజం గెలవాలి యాత్ర గురువారం జరిగింది. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక యార్లగడ్డ శ్రీనివాసరావు గుండెపోటుతో మరణించాడు. ఆయన భార్య నాగమణిని కుటుంబ సభ్యులను ఓదార్చి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వెనిగళ్ళ రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్, తెదేప మండల అధ్యక్షుడు వాసె మురళి పాల్గొన్నారు. అంతకుముందు నందివాడ మండలం అరిపిరాలలో భువనేశ్వరికి వెనిగండ్ల రాము స్వాగతం పలికారు.

ఈనెల 31 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : 2023-24 ఖరీఫ్ పంట కాలంలో కష్ణా జిల్లాలో ఇప్పటివరకు 55,562 మంది రైతుల నుండి రు.1070.07 కోట్ల విలువైన 4,88,590 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈనెలాఖరు వరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తారని, ఈనెల 31వ తేదీ నాటికి వాటిని మూసివేస్తారని తెలిపారు. కావున రైతులందరూ తాము పండించిన ధాన్యం ఈ నెలాఖరు లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని సూచించారు.

ఏప్రిల్ 31 వరకు ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఏప్రిల్ 31 వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంకా జిల్లాలో ధాన్యంనూర్పిడిలు కొనసాగుతున్నాయని, మార్చి నెల ఆఖరితో ధాన్యం కొనుగోలు ఆపివేస్తారని వార్తలు రావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిలిపివేస్తే నూరిపిడి చేసిన ధాన్యాన్ని ఎవరికి అమ్ముకోవాలో అర్థం కాక రైతుల అయోమయి పరిస్థితి ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కౌలుదారులకు సకాలంలో బకాయిలు రాకపోవటంతో చేసిన అప్పులు తీర్చలేక నాన ఇబ్బందులుఎదుర్కొన్నారని విచారం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇంకా నూర్పుడి చేయని కుప్పలు చాలా ఉన్నాయని, ఆ ధాన్యాన్ని కూడాప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ నెల వరకు చివరి వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన గోనె సంచులు, రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

మూడు రోజులకొకసారి తాగునీటి సరఫరా : కమిషనర్

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ను మున్సిపల్ కమిషనర్ బి వెంకటరామయ్య బుధవారం పరిశీలించారు. గూడూరు మండలంలోని తలకటూరులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ మంచినీటిని మున్సిపల్ ఏఈ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈనెల 18, 25 తేదీల్లో " దాహం కేకలు", "తాగునీటి ఎద్దడి" అన్న శీర్షికలు ప్రజాశక్తిలు వెలువరించి సంగతి పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ స్టోరేజీలోని నీటి జలసాంద్రత తక్కువగా ఉండటంతో మూడు రోజులకు ఒకసారి నీటిని పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పంట కాలువల నుంచి నీటిని విడుదల చేసేంత వరకు తాగునీటిని వధా చేయరాదని పేర్కొన్నారు.

2న కెయులో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలనే దకృథంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి ప్రత్యేక కషి ఫలితంగా కృష్ణా యూనివర్సిటీ నందు ప్రఖ్యాత మందుల తయారీ సంస్థ హెటిరో కంపెనీలో వివిధ విభాగాలలో ఉద్యోగాల కొరకు ప్రాంగణ ఎంపికలు ఏప్రిల్ 2న నిర్వహించనున్నట్లు కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామ శేఖర రెడ్డి తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో పాల్గొనుటకు బి. ఎస్. సీ (కెమిస్ట్రీ) అభ్యర్థులు, ఎమ్ఎస్‌సీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ పూర్తి చేసిన వారు, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, బి. ఫార్మసీ పూర్తి చేసుకున్న వారు, బి. ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, ఎమ్. ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న వారు, పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలలో కేవలం కష్ణా యూనివర్సిటీ విద్యార్థులే కాకుండా పై అర్హతలు గల ఎవరయినా ప్రాంగణ ఎంపికలకు హాజరవ్వచ్చన్నారు. అభ్యర్థులు వారి రెస్యూమ్ తో, పాస్ పోర్ట్ సైజు ఫోటో తో పాటు అభ్యర్థుల విద్యార్హత పత్రాలు రెండు సెట్ల జిరాక్స్ కాపీ లతో ఏప్రిల్ 2వ తారీకు ఉదయం 9 గంటల లోపు యూనివర్సిటీ నందు జరుగు ఇంటర్వ్యూకి హాజరవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులయిన అభ్యర్థులు ఉపయోగించుకొని ఉద్యోగాలు పొందాలని డాక్టర్ డి. రామ శేఖర రెడ్డి తెలిపారు.

వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జండర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాలయాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సాధారణ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు, పోలింగ్ కేంద్రాలలో కల్పించిన సదుపాయాలపై వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జండర్లు, సంబంధిత శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

తప్పుడు సమాచారంపై అప్రమత్తత అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్ ద్వారా ఎన్నికల సమాచారాన్ని అధికారికంగా అందిస్తామన్నారు. సిపి కాంతిరాణా టాటా మాట్లాడుతూ కచ్చితమైన సమాచారాన్ని ప్రచురించడం లేదా ప్రసారం చేయడం మీడియాకు ఎంతో ముఖ్యమన్నారు. ఏదైనా అంశానికి సంబంధించి సమాచారాన్ని ప్రచురించడానికి ముందు సంబంధిత అధికారులను సంప్రదించి సరిచూసుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. జెసి డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమాచారం కోసం మీడియాకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పాత చిత్రాలతో కాకుండా తాజా చిత్రాలతో కథనాలు రాస్తే వాటిపై తాము స్పందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డిఐపిఆర్ఒ యు.సురేంద్రనాథ్, డిపిఆర్ఒ ఎస్.వి.మోహనరావు, అడిషనల్ పిఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సహాయకులు వి.వి.ప్రసాద్, ఎ.వి.ఎస్.సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్త కవరేజీకి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ రామ్మూర్తిని కలెక్టర్ శాలువా కప్పి సత్కరించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, చిన్నపారుపూడి

టెండరు ప్రకటన

ఆర్ సినెం. నీల్ /2023 **తేదీ 23 -03 -2023**

కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం చిన్నపారుపూడి గ్రామ పంచాయతీ నందు 2024 -25 సం॥నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తి గత పద్ధతిపై పని చేయుటకు సీల్డు టెండర్లు ది. 30-03-2023వ తేది శనివారం మధ్యాహ్నం గం॥02-00 ని.ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి గారిచే స్వీకరించ బడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం.2-30 ని.లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	కావాల్సిన వ్యక్తుల సంఖ్య	పని కాలం	ధరవత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు నలుగురు వ్యక్తుల సేవలు	(1)	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం ముగ్గురు వ్యక్తులు	(1)	॥	రూ 1,000/-
3.	వీధి విద్యుత్ పనులు రిపేరు	(1)	॥	రూ 1,000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.
2. నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం// నగుళ్ళ శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామ పంచాయితీ, చిన్నపారుపూడి

సం// యస్.నరేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, చిన్నపారుపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయం, జువ్వనపూడి

టెండరు ప్రకటన

ఆర్ సినెం. నీల్ /2023 **తేదీ 23 -03 -2023**

కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం జువ్వనపూడి గ్రామ పంచాయతీ నందు 2024 -25 సం॥నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తి గత పద్ధతిపై పని చేయుటకు సీల్డు టెండర్లు ది. 30-03-2023వ తేది శనివారం మధ్యాహ్నం గం॥ 02-00 ని. ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి గారిచే స్వీకరించబడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం॥2-30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	కావాల్సిన వ్యక్తుల సంఖ్య	పని కాలం	ధరవత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు నలుగురు వ్యక్తుల సేవలు	(1)	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం ముగ్గురు వ్యక్తులు	(1)	॥	రూ 1,000/-
3.	వీధి విద్యుత్ పనులు రిపేరు	(1)	॥	రూ 1,000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.
2. నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం// నిలపాల పేరేసు
సర్పంచ్
గ్రామ పంచాయితీ, జువ్వనపూడి

సం// యస్.నరేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, జువ్వనపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయం, అప్పికట్ల

టెండరు ప్రకటన

ఆర్ సినెం. నీల్ /2023 **తేదీ 23 -03 -2023**

కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం అప్పికట్ల గ్రామ పంచాయతీ నందు 2024 -25 సం॥నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తిగత పద్ధతిపై పని చేయుటకు సీల్డు టెండర్లు ది. 30-03-2023వ తేది శనివారం మధ్యాహ్నం గం॥ 02-00 ని. ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి గారిచే స్వీకరించబడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం॥2-30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	కావాల్సిన వ్యక్తుల సంఖ్య	పని కాలం	ధరవత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు నలుగురు వ్యక్తుల సేవలు	(1)	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం ముగ్గురు వ్యక్తులు	(1)	॥	రూ 1,000/-
3.	వీధి విద్యుత్ పనులు రిపేరు	(1)	॥	రూ 1,000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.
2. నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం// వేలంకి సరళాదేవి
సర్పంచ్
గ్రామ పంచాయితీ, అప్పికట్ల

సం// యస్.నరేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, అప్పికట్ల

గ్రామ పంచాయతీ కార్యాలయం, ఈదులమద్దాలి

టెండరు ప్రకటన

ఆర్ సినెం. నీల్ /2023 **తేదీ 23 -03 -2023**

కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం ఈదులమద్దాలి గ్రామ పంచాయతీ నందు 2024 -25 సం॥నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తిగత పద్ధతిపై పని చేయుటకు సీల్డు టెండరు ది. 30-03-2023వ తేది శనివారం మధ్యాహ్నం గం॥ 02-00 ని. ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి గారిచే స్వీకరించబడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం॥2-30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	కావాల్సిన వ్యక్తుల సంఖ్య	పని కాలం	ధరవత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు నలుగురు వ్యక్తుల సేవలు	(1)	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం ముగ్గురు వ్యక్తులు	(1)	॥	రూ 1,000/-
3.	వీధి విద్యుత్ పనులు రిపేరు	(1)	॥	రూ 1,000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.
2. నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం// వంగర హిమబిందు విష్ణుప్రియ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, ఈదులమద్దాలి

సం// యస్.నరేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, ఈదులమద్దాలి

జనరల్ నోటీసు

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో
యస్.ఒ.పి, 2/2024

బిట్వీన్:
1) Tipirneni Venkata Siva Naga Lakshmi, w/o. Late Tipirneni Dwaraka Prasad, aged 52 years, House wife, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District
2) Tipirneni Naga Sai Poojitha, d/o. (Late) Tipirneni Dwaraka Prasad, aged 29 years, Private employee, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District
3) Tipirneni Gayatri, d/o. (Late) Tipirneni Dwaraka Prasad, aged 25 years, private employee, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District.

and

1) Ede Rushamani, w/o. Babu Rao, aged 70 years, agriculture, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District.
2) Ede Sudharani, w/o. Koteswara Rao, aged 50 years, Agriculture, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District.
3) Ede Mahesh Babu, s/o. Koteswara Rao, aged 23 years, student, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District.
4) Ede Mounica, d/o. Koteswara Rao, aged 21 years, student, resident of Angaluru village, Gudlavalleru Mandal, Krishna District.

ఈ నెంబరులో యస్.ఓ.పి. లో 1టవ పిటీషనరుకు భర్తగారున్ను, 2 టు 3 పిటీషనర్లుకు తండ్రి గారు అయిన త్రిపురనేని ద్వారకా ప్రసాద్ గారు ది.1-1-2020 తేదీన ఇంటెస్టేట్గా చనిపోయినారు. ఈ నెంబరులోని రెస్పాండెంట్స్ మీద గుడివాడ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి (ఎఫ్.టి.సి.) కోర్టులో త్రిపురనేని ద్వారకా ప్రసాద్ గారు ఓయస్ 30. 366/2014 రెస్పాండెంట్సుపై దావా దాఖలుచేయగా ది. 5-3-2019 వ తేదీన రెస్పాండెంట్సును లేటు ఈడే కోటేశ్వరరావు గారి వల్ల సంక్రమించిన ఆస్తులపై డిక్రీ బాకీని రాబట్టు కొనే లాగున డిక్రీ యిచ్చియున్నారు. సదరు ద్వారకా ప్రసాద్ గారికి 1 టు 3 పిటీషనర్లు వారసులై యున్నారు. సదరు డిక్రీ బాకీ రు.3,68,802/-లు రెస్పాండెంట్లు మీద ఎగ్జిక్యూషన్ పిటీషను అమలు జరుపుట రాబట్టుకొనుటకు గాను 1 టు 3 పిటీషనర్లు సక్సేషను సర్టిఫికెట్ నిమిత్తం యస్ ఒపి ని దాఖలుచేయగా జనరల్ నోటీసులు నిమిత్తం ది. 11-4-2024 తేదీకి వాయిదా అయివున్నది. కనుక పై నెంబరు గల ఓ.పి. లో రెస్పాండెంట్సుకు గానీ మరిఎవ్వరికైన అభ్యంతరములు వున్న యెడల వాయిదా రోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును అని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా 11-4-2024

పామర్తి శ్రీనివాసరావు
అడ్వకేటు, గుడివాడ.
గుడివాడ
25-3-2024
సెల్ నెం :**9848390457**

ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 1వ అదనపు న్యాయమూర్తి వారి కోర్టు, మచిలీపట్నంలో
GWOP No. 18 OF 2024

(మైనరు ఇంకొల్లు తౌరణ్, 13 సం.లు, సంరక్షురాలు ఇంకొల్లు మంగమణి దాఖలు చేసిన పిటీషన్)

మధ్య :
ఇంకొల్లు మంగమణి ..... పిటీషనరు
మరియు
ఎవరికి చెందితే వారికి ... రెస్పాండెంట్

పై పిటీషన్లోని పిటీషనరు తన కుమారుడు మైనరు వయస్సు 13 సం.లు, ఇంకొల్లు తౌరణ్కు సంబంధించిన ఆస్తిని అమ్ముట కొరకు అనుమతి కోరుచూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్పై ఇంకొల్లు తౌరణ్కు సంబంధించిన ఆస్తిని అమ్ముటలో ఎవరికైనా అభ్యంతరములు, హక్కులు వున్న యెడల ది.19-04-2024న ఉదయం గం. 10.30 ని॥ లకు పై కోర్టు వారి ముందు హాజరై పైకోర్టు వారికి తమ అభ్యంతరములు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ తెలుపుకొనుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

షెడ్యూలు ఆస్తి : కృష్ణాజిల్లా, మచిలీపట్నం స.రి. వారి యిలాకా, మచిలీపట్నం టౌన్, చిలకలపూడి, కొబ్బరితోట, మున్సిపల్వార్డు నెం.20, పాత డోరు నెం. 20/131, ప్రస్తుత డోరు నెం. 20/131-2రునకు చెందిన 74.41 చ.గ.ల స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, సదరు స్థలములో వున్న ఎసెస్మెంటు నెం. 1070050446 రు గల ఆర్.సి.సి. డాబా ఇల్లు స్థలమునకు హద్దులు.
తూర్పు : దాసరి వెంకటేశ్వరరావు గారి స్థలము మరియు ప్రహరీగోడ అ. 70-3 లు.
దక్షిణం : మున్సిపల్ రోడ్డు అ. 11-6 లు
పడమర : చిలంకుర్తి నరసింహారావు గారి స్థలము మరియు ప్రహరీగోడ అ. 70-0 లు
ఉత్తరం : మున్సిపల్ రోడ్డు అ. 8-6 లు

(శ్రీ కోర్టువారి అనుమతితో)

కోట మెహర్ ప్రసాద్
అడ్వకేట్, మచిలీపట్నం.
మచిలీపట్నం
ది.27-03-2024
ఫోన్ నెం. 9440772309

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ డో.నెం-45/A, సాయి పూరి కాలనీ, హైదరాబాద్, నివాసి అయిన **మొరపాక సీతా రామ లింగేశ్వర శర్మ** గారి భార్య **శేషరత్న కుమారి** ఇచ్చిన సంజాయిషి మేరకు, యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా:- షెడ్యూల్ దాఖలా ఆస్తి మా క్లయింట్ యెక్క జాయింట్ కుటుంబం యొక్క అవిభాజ్య ఆస్తి అయివున్నది. సదరు ఆస్తికి మా క్లయింట్ మరియు ఆమె కుమారుడు అయిన **సూర్య భగవాన్** లు హక్కుదారులు అయివున్నారు. కాగా మా క్లయింట్కి తెలియ వచ్చిన విషయం ఏమనగా, తన కుమారుడు మా క్లయింట్ యొక్క ప్రమేయం లేకుండా షెడ్యూల్ ఆస్తిని అమ్మకము చేయుటకు ప్రయత్నం చేస్తునట్టు తెలిసినది. కావున ఎవరైనా సదరు ఆస్తిని కొనుటకు ప్రయత్నం చేసిన యెడల వారికి ఎటువంటి హక్కు రాదు, కావున ఎవరైనా ఆస్తిని కొనదలచినయెడల మా క్లయింట్ని కూడా సంప్రదించవలెను. లేనియెడల వారిపై మా క్లయింట్ సివిల్ మరియు క్రిమినల్ చెర్యలు తీసుకొనెను.

షెడ్యూల్

యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి యిలాక, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ అయోధ్య నగర్ **సర్వే నెం-97/6A దాఖలా చ.గ. 463** లో ప్రభుత్వం వారికి ఇచ్చిన **చ.గ. 211 లు** మిగిలిన **చ.గ 252 లు** ఖాళీ నివేశ స్థలమునకు **హద్దులు:- తూర్పు:** వందనపు సత్యనారాయణ వగైరాల స్థలం, **దక్షిణం:** శిష్టా వెంకటేశ్వర్లు గారికి విక్రయించిన స్థలం, **పడమర:** పుప్పలపాటి పిచ్చి రాజు గారి దత్తత కుమారుడు వెంకట రామ రాజు వగైరాల స్థలం, **ఉత్తరం:** బుడమేరు కట్ట రోడ్డు హద్దు. ఈ హద్దుల మద్యస్తమున చ.గ 252 లు స్థిరాస్తి ఖాళీ నివేస స్థలం.

ఇట్లు

మొరపాక శేష రత్న కుమారి
W/o సీతా రామ లింగేశ్వర శర్మ
డో.నెం-45/A, సాయి పూరి కాలనీ,
హైదరాబాద్.

బద్దిగం వెంకట రెడ్డి
అడ్వకేట్
రూమ్ నెం-7,గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్ట్ ఎదురు, ఒంగోలు.
ఫోన్ నెం: **9703021077**

గ్రామ పంచాయతీ కార్యాలయం, రేమల్లె

టెండరు ప్రకటన

ఆర్ సినెం. 03/2024 **తేదీ.27-03-2024**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రేమల్లె గ్రామ పంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు గాను ది. 28-3-2024వ తేదీ ఉదయం 10-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	పని వ్యక్తులు	టెండరు పని కాలం	ధరవత్తు
1.	ఎలక్ట్రీషియన్	01	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	మోటారు ఆపరేటర్లు	02	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 1,000/-
3.	స్వీపర్లు	05	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-

గమనిక: 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంటు ఇవ్వబడును.

సం// శ్రీమతి చౌటపల్లి భారతి
సర్పంచ్
గ్రామ పంచాయితీ, రేమల్లె

సం// కె.సురేష్‌బాబు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, రేమల్లె

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొత్తపల్లి

టెండరు ప్రకటన

ఆర్ సినెం. 03/2024 **తేదీ.27-03-2024**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు గాను ది. 28-3-2024వ తేదీ ఉదయం 10-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	పని వ్యక్తులు	టెండరు పని కాలం	ధరవత్తు
1.	ఎలక్ట్రీషియన్	01	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	స్వీపర్లు	02	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 1,000/-
3.	మోటారు ఆపరేటర్లు	01	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-

గమనిక: 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంటు ఇవ్వబడును.

సం// శ్రీమతి షేక్ హసినాభీ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కొత్తపల్లి

సం// కె.సురేష్‌బాబు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కొత్తపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయం, బిళ్ళనపల్లి

టెండరు ప్రకటన

ఆర్ సినెం. 02/2024 **తేదీ.27-03-2024**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బిళ్ళనపల్లి గ్రామ పంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు గాను ది. 28-3-2024వ తేదీ ఉదయం 10-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	పని వ్యక్తులు	టెండరు పని కాలం	ధరవత్తు
1.	ఎలక్ట్రీషియన్	01	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-
2.	స్వీపర్లు	02	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 1,000/-
3.	మోటారు ఆపరేటర్లు	01	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ 1,000/-

గమనిక: 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంటు ఇవ్వబడును.

సం// శ్రీ వెలివెల రామకృష్ణ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, బిళ్ళనపల్లి

సం// కె.సురేష్‌బాబు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, బిళ్ళనపల్లి

నగరాభివృద్ధికి గత పాలకులు చేసింది శూన్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అజిత్ సింగ్‌నగర్: నగరాబివృద్ధికి గత పాలకులు చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. గురువారం 59వ డివిజన్ అజిత్ సింగ్‌నగర్‌లో 'మార్పు కోసం సిపిఎం పాదయాత్ర' నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మంత్రి పదవులు వెలగబెట్టిన వైసిపి, టిడిపి నేతలు విజయవాడ నగరానికి ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి, వైసిపి పాలనలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు నగరాభివృద్ధికి చేసింది తక్కువ భారాలు మోపింది ఎక్కువని విమర్శించారు. నగరంలో నీటి ఎద్దడితో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నా, నీటి కాలుష్యంతో ప్రజారోగ్యం దెబ్బతింటున్నా పట్టించుకునే నాధుడు లేడన్నారు. కృష్ణానది నీటిమట్టం తగ్గటంతో రాబోయే కాలంలో మరింత నీటి ఎద్దడి పెరిగే ప్రమాదం ఉందన్నారు. వేసవిలో నీటి సమస్య పరిష్కారానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో నగరపాలక సంస్థ విఫలమైందన్నారు. ప్రజాప్రతినిధులు మొద్దు నిద్ర పోతున్నారన్నారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు 24 గంటల నీటి పథకం పేరుతో నీటి మీటర్లు బిగించటానికి అత్యుత్సాహం చూపిస్తున్నారు తప్ప నీటి ఎద్దడిని అరికట్టడానికి దృష్టి సారించడం లేదన్నారు. 460 కోట్ల రూపాయల మురుగు కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించినా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడలేదన్నారు. దోమల నివారణకు పేదలతో సహా నగర ప్రజలందరూ ప్రతినెలా వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. దోమలను అరికట్టలేని నేతలు నగరాభివృద్ధి గురించి ప్రగల్బాలు పలకడం శోచనీయమన్నారు. ఆస్తి పన్నులు పెంచడం, చెత్తపన్ను ప్రజలపై రుద్దటం తప్ప పాలకులు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణరావు, కె.దుర్గారావు, బి.రూబెన్, ఎస్‌కె రసూల్, ఎస్‌కె రషీద్, బెంజిమెన్, ఎ.పున్నారావు, పిఎస్ఎన్ మూర్తి, ఎస్‌కె నిజాముద్దీన్, వెంకటేశ్వరరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

జల సంపదను పెంచుకోవాలి : నియంత



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నేడు ప్రపంచవ్యాప్తంగా మంచినీటి లభ్యత ఒకపెద్ద సమస్యగా మారిందని ఐక్య రాజ్యసమితి ఆందోళన చెందుతుందని గోరా సైన్సు సెంటర్ డైరెక్టర్ నియంత అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో వాటర్ ఫర్ ప్రాస్పరిటీ అండ్‌పీస్ అనే అంశంపై గురువారం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియంత మాట్లాడుతూ టెక్నాలజీ ఎంత పెరుగుతున్నా సహజ నీటి వనరుల ఎడల ప్రజలు శ్రద్ధ వహించడం లేదని, వారిలోని అవగాహనా లోపం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నీరు జీవనాధారమని, అది మన భూమి మీద కేవలం వర్షం రూపంలో లభిస్తుందని,అలాంటి నీటిని మనం చెరువులు, సరస్సుల రూపంలో దాచుకోవాలని, భూగర్భ జల సంపద పెంచాలని కోరారు. కాలుష్య కారకాల నుండి నీటిని కాపాడుకోవడాలని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రపంచజల వనరుల దినోత్సవం రోజున విద్యార్థులకు ' నీటి ప్రాధాన్యత తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలోని విజేతలకు డాక్టర్ మారు, సకల, డాక్టర్ డిమోస్ గోరా బహుమతులు అందజేశారు.

ఎఐఐలో అత్యాధునిక చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎఐఐ)లో ఏవ మాల్ఫార్మేషన్ అత్యాధునిక చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ రేడియేష్ ఆంకాలజిస్టు డాక్టర్ ఎస్.మణికుమార్ తెలిపారు. నగరంలోని అమెరికన్ ఇనిస్టిట్యూట్ హాస్పటల్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడులోని ఎడమ ఫ్రంట్‌లో ఆర్టెరియోవీనస్ మాల్ఫార్మేషన్‌తో బాధపడుతున్న 52 సంవత్సరాల పురుషుడికి తమ హాస్పటల్‌లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. రక్త నాళాలు అసాదారణంగా చిక్కుముడి పడటాన్ని ఏవీ వైకల్యంగా పేర్కొంటారన్నారు. అత్యాధునిక న్యూరో ఆంకాలజికల్ చికిత్సను తమ హాస్పటల్ వైద్యబృందం అందించినట్లు తెలిపారు. సాదారణంగా ఎంతో కిష్టమైన చికిత్సనుతమ హాస్పటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందం కారణంగానే సాధ్యమైందని తెలిపారు. తమ హాస్పటల్‌లో అత్యాధునిక వైద్యచికిత్సతోపాటు నిపుణులైన వైద్యసిబ్బంది కారణంగానే క్లిష్టమైన చికిత్సను సులభంగా విజయంతంగా నిర్వహించినట్లు తెలిపారు.



మణికుమార్

లుమినస్ సోలార్ ప్యానెల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ ఎనర్జీ సొల్యూషన్స్ కంపెనీ లుమినస్ అత్యాధునిక సోలార్ ప్యానెల్ తయారీని ప్రారంభించినట్లు సంస్థ సీఈవో ప్రీతి బజాజ్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని లుమినస్ సంస్థ రీజనల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. సస్టైనబిలిటీ, సౌర శక్తి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో తమ సంస్థ ముందడుగు వేస్తుందని అన్నారు. రుద్రాపూర్‌లోని తమ కంపెనీలో మొదటి సోలార్ ప్యానెల్ యూనిట్‌ను ప్రారంభించిందని అన్నారు. తమ సంస్థ రానున్న కాలంలో సోలార్ వ్యవస్థను మరింత బలోపేదం చేయడంతో పాటు సోలార్‌ను వినియోగించే విధంగా కూడా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

అందుబాటులోకి 'విక్స్' రోల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: దగ్గు, జలుబులకు నెంబర్ వన్ బ్రాండ్‌గా ఉన్న విక్స్ రోల్ ఆన్‌పేరుతో నూతన ఔషధం మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు పీ అండ్ జీ హెల్త్‌కేర్ లీడ్ హెడ్ సాహిల్ సేథీ తెలిపారు. నగరంలని పిఅండ్‌జీ హెల్త్ కేర్ సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత 125 సంవత్సరాలుగా శక్తివంతమైన ఉపశమనం, సంరక్షణ వారసత్వాన్న కలిగిన విక్స్ సరికొత్తగా జలుబు, దగ్గుకు నూతన ఔషధాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. న్యూ విక్స్ రోల్ తలనొప్పి నుండి వేగవంతమైన ఉపశమనంతో పాటు నిద్రలేమి సమస్యను కూడా పరిష్కరిస్తుందన్నారు. రానున్న కాలంలో మరిన్నికొత్త బ్రాండ్లను వినియోగదారుల కోసం అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

కోడ్ పరిధిలోకి రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు : జెసి



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేసే రేషన్ డీలర్లు, రేషన్ డోర్ డెలివరీ చేసే ఎండియూ ఆపరేటర్లు ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తారని, కోడ్‌కు విరుద్ధంగా డీలర్లు, ఆపరేటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు తెలిసినా క్రిమినల్ కేసు నమోదు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు ఆధ్వర్యంలో గవర్నర్పేట అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనంలో జిల్లాస్థాయిలో ఎండియు ఆపరేటర్ల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ఎండియూ ఆపరేటర్లు తమకు ఇచ్చిన వాహనాల మీద సిఎం ఫొటోను ఎన్నికల నియమావళి ప్రకారం కనిపించకుండా స్టిక్కరింగ్ చేయాలని చెప్పారు. వాహనాలు పార్కింగ్ చేసిన సమయంలో ఎవరన్నా స్టిక్కరింగ్ తొలగించిన దానికి బాధ్యుడు ఎండియూ ఆపరేటర్ అవుతాడని హెచ్చరించారు. వాట్సప్ డీపీలో రాజకీయ నాయకులతో దిగిన ఫొటోలు పెట్టకూడదన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రేషన్ పంపిణీ సక్రమంగా జరిగేలా బాధ్యతగా ఉండాలని సూచించారు. రేషన్ పంపిణీ సమయంలో ఎండియూ ఆపరేటర్‌తో పాటు తప్పనిసరిగా వాలంటీర్ కూడా ఉండాలని చెప్పారు. ఎండియూ ఆపరేటర్‌కి తనకిచ్చిన పాయింట్లలో వాహనాన్ని నిలిపి రేషన్ పంపిణీ చేయాలని అలా కాకుండా వీధి చివర ఎక్కడో వాహనం పెట్టి పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్‌ఓ సర్కిల్ వన్ సత్యనారాయణరెడ్డి, సర్కిల్ టు ఆచారి, ఏఎస్‌ఓ సర్కిల్ 3 లక్ష్మణ్ బాబు, డిఎస్‌ఓ కార్యాలయ సూపరింటెండెంట్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ మృతికి సంతాపం



ప్రజాశక్తి-గంపలగూడెం: ఊటుకూరు గ్రామానికి రైతు సంఘం అభిమాని సాదినేని రాధాకృష్ణ (45) గుండెపోటుతో గురువారం తన నివాసంలో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం నాయకులు చెరుకు వీరారెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, చెరుకూరి రాధాకష్ణమూర్తి, జనార్ధన చారి, సత్యంబాబు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు.

ఎన్నికల సన్నాహాలపై సమీక్ష




ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఆర్డీవో కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రరావు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్‌ను ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా, ఎక్కడా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచారాలు గానీ, సమావేశాలు గానీ అనుమతులు లేకుండా జరప కూడదని తెలిపారు. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. వాలంటీర్లు ఎక్కడా కూడా రాజకీయ పార్టీలు, వ్యక్తులను కలిసి మద్దతు తెలపకుండా చూడాలని ఆదేశించారు. నియమ నిభందనలు ఉల్లంఘించిన యెడల వాలంటీర్లపై ఎన్నికల నియామవళి ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తిరుమలగిరి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము యొక్క హుండీల లెక్కింపు గురువారం నిర్వహించారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం వేదాద్రి దేవాలయ కార్యనిర్వహణాధికారిని సిహెచ్ హేమలతాదేవి పర్యవేక్షణాధికారిగా వ్యవహరించగా పరిటాల సేవసమితి వారి సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీల ద్వారా రూ.9,18,889, అన్నదానం ద్వారా రూ.14,845, మరియు 15 గ్రాముల బంగారం, 55 గ్రాముల వెండి వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి డి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

నందిగామ బార్ అసోసియేషన్ ఎన్నిక



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ బార్ అసోసియేషన్ ఎలక్షన్ ఆఫీసర్ నంద్రు శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ దర్శి అర్జున ఆధ్వర్యంలో నందిగామ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నంద్రు బాబు విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా కురగంటి కష్ణంరాజు, సెక్రటరీగా అద్దంకి మణిబాబు, ఎక్కిరాల హనుమంతరావు, ట్రెజరర్‌గా చాట్రగడ్డ రవికుమార్, లైబ్రేరియన్ ఆనందం విజయభాస్కర్, స్పోర్ట్స్, కల్చరర్‌గా గుగులోత్ రామారావు, లేడీస్ రిప్రజెంటేటివ్‌గా కురగంటి ప్రవీణ ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న రైతుల శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కషి విజ్ఞాన కేంద్రంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు గురువారం పసు సంపదను వ్యవసాయంలో అనుసంధానం చేయుట వలన కలిగే అధిక ఆదాయం వనరుల గురించి బస్సు వైద్య విభాగం డాక్టర్ టి.జస్వంత్ రెడ్డి వివరించారు. తర్వాత మేకల పెంపకం, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం మీద అవగాహన కల్పించారు. కోడి పిల్లల ఉత్పత్తి మీద ఇంక్యేటర్ను ఉపయోగించే విధానం గురించి పద్ధతి ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ ఎన్. రాజశేఖర్ ఎస్.ఎం.ఎస్ (సస్యరక్షణ) వివిధ పంటల మీద పీడలను వివరించారు. డాక్టర్ పి. ఎన్ .శివప్రసాద్ మరియు డాక్టర్ ఐ. వెంకట్ రెడ్డి తక్కువ శ్రమతో కూడిన యంత్రికరణ గురించి పద్ధతి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.